క్లుప్తంగా

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక


విక్రమ్


వనజ

జఫర్‌గఢ్: మండల కేంద్రం లోని ప్రభుత్వ మోడల్ కళాశాల, సోషల్ వేల్ఫేర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులు విక్రమ్, వనజ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మోడల్ కళాశాలకు చెందిన కె.విక్రమ్, సోషల్ వేల్ఫేర్ కళాశాలకు చెందిన కె. వనజ ఇటీవల సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో జరిగిన షూటింగ్ బాల్ జూనియర్ బాలబాలికల విభాగంలో ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. డిసెంబర్‌లో కోల్‌కత్తా పట్టణంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. కాగా, ఎంపికైన విద్యార్థులను అసోసియేషన్ జిల్లా చైర్మన్ యుగేందర్‌రెడ్డి, అధ్యక్షుడు మంద రమేశ్, ప్రి న్సిపాళ్లు శ్రీకాంత్, వరలక్ష్మి తదితరులు అభినందించారు.

సర్వేకు సహకరించాలి

పాలకుర్తి టౌన్: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పూర్తి వివరాలు ఇచ్చి సహకరించాలని ఎంపీడీఓ రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

చిల్పూరు: ఇంటింటి సమగ్ర సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కుల రాజయ్య కోరారు. మండలంలోని రాజవరంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల్‌రెడ్డి చేపడుతున్న సర్వేను శనివారం ఆయన పర్యవేక్షించారు.

నియామకం



బచ్చన్నపేట: పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని మచ్చ నరేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు నరేందర్‌కు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ నియామకపత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. అప్పం శ్రీనివాస్‌రావు, వేముల బాలరాజు, మురళి, మచ్చ నగేష్, సతీష్‌కుమార్, భేతి కృష్ణమూర్తి, వెంకటేష్, నాగేష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



దేవరుప్పుల: మండల కేంద్రంలోని వలస కూలీలకు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అనంతరామ రైసుమిల్ యజమాని బుక్కా అనంతలక్ష్మి, రామయ్య దంపతుల ఆధ్వర్యంలో దుప్పట్లను శనివారం పంపిణీ చేశారు. సేవా దృక్పథంతో 30 మంది బీహార్ కూలీలకు దుప్పట్లు అందించినట్లు వారు పేర్కొన్నారు. సత్యనారాయణ, శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.

భజన మండలి సభ్యులకు టీషర్టులు..

బచ్చన్నపేట: బండనాగారం రామలింగేశ్వర స్వామి భజన మండలి సభ్యులకు గ్రామానికి చెందిన మానెపల్లి రాము టీషర్టులను పంపిణీ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, అప్పుడే సమాజంలో అసమానతలు, బేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమానత్వంతో జీవిస్తారని అన్నారు. ఈ సందర్భంగా రామును భజన మండలి సభ్యులు సన్మానించారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి



జనగామ రూరల్: విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కౌన్సిలర్ భూలక్ష్మి నాగరాజు, లైబ్రేరియన్ రాంచందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను సన్మానించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

చిల్పూరు: పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. మండలంలోని నష్కల్ గ్రామ శివారు వ్యవసాయ భూమిలో పేకాడుతున్నారన్న పక్కా సమాచారంతో దాడి చేయగా ఏడుగురు పేకాడుతూ కనిపించారన్నారు. వారిని అదుపులోకి తీసుకుని రూ.1,640, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కనుల పండువగా వారకల్యాణం


చిల్పూరు: కల్యాణంలో పాల్గొన్న భక్తులు


జనగామ: పూజ చేస్తున్న భక్తులు


బచ్చన్నపేట: తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ కనుల పండువగా స్వామివారి వారకల్యాణం నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో దేవులపల్లి కృష్ణచైతన్య-శ్రీను, వెంకటేశ్వరరావు-అనురాధ, ఘన్‌పూర్‌కు చెందిన పులి రమేశ్-రాజమణి, బత్తిని సుధాకర్-భాగ్యలక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత అభివృద్ధి శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి, సంగోజు మోహనాచారి-శంకరలక్ష్మి, గుళ్లపల్లి శ్రీనివాస్-భవాని, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, వీరన్న, మల్లికార్జున్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా, బుగులు వేంకటేశ్వరస్వామి రాత్రి విశేష పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.


పుష్పాలంకరణలో బుగులు వేంకటేశ్వరస్వామి

రమణీయం శివపార్వతుల కల్యాణం

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారం గ్రామంలోని రామలింగేశ్వరాలయంలో శివుడు పాగా అలంకరణతో వరుడయ్యాడు. ఆది దంపతుల కల్యాణ తంతు వీరశైవ సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాల నడుమ శుక్రవారం రాత్రి 12 గంటలకు వైభవంగా జరిగింది. ఆలయ పూజారి జంగిలి ఆంజనేయులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా మూడు రోజుల పాటు ఉత్సవాలను జరుపుతామన్నారు. ఈ కల్యాణానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి కవితరాజనర్సు, కొప్పురవు శ్రీలతశ్రీనివాస్‌రెడ్డి, చల్ల సుధాకర్‌రెడ్డి, నాయకులు కొల్ల నర్సిరెడ్డి, కొప్పురవు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కార్తీక పూజలు

జనగామ: పట్టణంలోని బతుకమ్మకుంట విజయ దుర్గా మాత ఆలయంలో కార్తీమాస పర్వదినం పురస్కరించుకుని శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి రాజలింగారాధ్యశర్మ మంత్రోచ్చారణల నడుమ కుటుంబాలు వ్రతాలను చెల్లించుకున్నారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు మాతకు కట్నకానుకలను సమర్పించి, చల్లంగా ఉండేలా దీవించు తల్లీ అంటూ వేడుకున్నారు.

సోమేశ్వరాలయంలో..

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ఆలయ కల్యాణ మండపం ఆవరణంలో కార్తీక దీపోత్సవంలో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు అర్చకులు తాంబులం, స్వామి వారి ప్రసాదాన్ని అర్చకులు అందజేశారు.

'రాజీనామా చేసి నిజాయితీ చాటుకోవాలి'


స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: నీతి, నిజాయితీ అని చెప్పుకునే ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణుల కష్టంతో గెలిచిన ఎమ్మెల్యే పదవికి, బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వానికి తక్షణమే రాజీనామా చేయాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, జిల్లా నాయకుడు కనకం రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కడియం శ్రీహరిపై, అతని అనుచరుల వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. ఆకుల కుమార్, చల్లా చందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఆగారెడ్డి, తాటికొండ సురేష్‌కుమార్, మహేందర్ రెడ్డి, మారెపల్లి ప్రసాద్, గాదె రాజు, ఒగ్గు రాజు, మునిగెల రాజు, గుర్రం శంకర్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి: తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజకీయ దిగజారుడు ఆరోపణలు మానుకోవాలని.. దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేయాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నుంచి గెలిచి కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి అధికార దాహం, స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరడం సిగ్గుచేటన్నారు. జనగామ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముప్పిడి విజయ్, నాయకులు నూనెముంతల యాకస్వామి, ముక్క పరుశరాములు, బండి కుమార్‌గౌడ్, జీడికంటి నాగరాజు, బాలరాజ్, తిప్పారపు బాబురావు, సునావత్ కుమార్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలుపొందాలని, అప్పటివరకు నిరసనలు చేపడ్తామని బీఆర్‌ఎస్ నియోజకవర్గ కన్వీనర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ మాలోత్ రమేశ్‌నాయక్ అన్నారు. శ్రీపతిపల్లిలోని మనోజ్‌రెడ్డి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రంగు హరీశ్, ఉడుత వెంకన్న, రైతు వెంకన్న ఉన్నారు.

లింగాలఘణపురం: బీఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామా చేసి తిరిగి గెలువాలని నియోజకవర్గ బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి చౌదరిపల్లి శేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. భాగ్యలక్ష్మి, ఏదునూరి వీరయ్య, శ్రీహరి, రాహుల్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జానీపాషా, ఎడ్ల రాజు, రవి, మహేశ్, మల్లేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూం ఇళ్లు ఆక్రమిస్తే చర్యలు


డబుల్‌బెడ్రూం ఇళ్లలో చేరిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న అధికారులు

దేవరుప్పుల: ఆయా గ్రామాల్లో గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్లను నిబంధనలను విస్మరించి ఆక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు అనివార్యమని తహసీల్దార్ ఎం.మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండంలలోని కడవెండిలో లబ్ధిదారులకు కేటాయించబడిన 30 డబుల్‌బెడ్రూంలను గ్రామస్తులు మరోసారి ఆక్రమించారు. ఈ విషయమై సమచారం అందుకున్న తహసీల్దార్, ఎస్సై ఊర సృజన్‌కుమార్‌తో కలిసి చేరుకోగా వాగ్వావాదం చోటుచేసుకుంది. ఇళ్లలో చేరిన వారికి అధికార యంత్రాంగం కౌన్సెలింగ్ చేయడంతో ఎట్టకేలకు ఖాళీ చేశారు. నాయబ్ తహసీల్దార్ లక్ష్మీనాయక్, కొడకండ్ల ఎస్సై చింత రాజు, ఆర్‌ఐ రాజు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్‌కు ఘన స్వాగతం


టీపీసీసీ చీఫ్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

జనగామ రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో శనివారం వరంగల్ వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను నెల్లుట్ల బైపాస్ వద్ద డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికారు. వారితో పాటు వరంగల్‌కు వెళ్లి సమావేశంలో పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ తోపాటు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉన్నారు.

రఘునాథపల్లి: హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం ఘనస్వాగతం పలికారు. కోమల్ల టోల్‌ప్లాజా పీసీసీ చీఫ్‌కు శాలువాలు, బొకేలు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మారుజోడు రాంబాబు, మేకల నరేందర్, కోళ్ల రవిగౌడ్, నామాల బుచ్చయ్య, లింగాజీ, తోటకూరి రమేష్, రంగోజు ఈశ్వరయ్య, దెవేందర్‌రెడ్డి, షబ్బీర్, బిక్షపతినాయక్, కృష్ణ, పోకల శ్రీనివాస్, వీరస్వామి, ఆంజనేయులు, యాకుబ్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


నర్మెట: మాట్లాడుతున్న కేవీఎల్‌ఎన్ రెడ్డి

నర్మెట: క్రియాశీలక సభ్యత్వ నమోదులో ప్రతీ కార్యకర్త చురుకుగా పాల్గొని బూత్ స్థాయినుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని బీజేపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రభారి కేవీఎల్ఎన్ రెడ్డి అన్నారు. మండల శాఖ అధ్యక్షుడు రంగు మురళి అధ్యక్షతన కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి ప్రతీబూత్ నుంచి 200 సభ్యత్వాలు నమోదు చేయాలని, రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని తెలిపారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్, కార్యదర్శి ధరావత్ రాజు, మండల సభ్యత్వ కన్వీనర్ సాక్కం అనిల్ కుమార్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి సిద్దులు, దళిత మోర్చా అధ్యక్షుడు కొంరెళ్ళి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి కపిల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

జఫర్‌గఢ్: స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ అధ్యక్షతన శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ధీటుగా ఎదుర్కొవాల్సిన అవసరం ఉందన్నారు. ఎండీ వలిపాష, ఇల్లందుల సారయ్య, అన్నెపు రమేశ్, మోడెం అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



నర్మెట: మండలంలోని వెల్దండలో బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను సంస్థ ప్రోగ్రాం మేనేజర్ మధుసూదన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం కంతి చరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలక్క గత 20 ఏళ్ల క్రితం స్థాపించిన బాలవికాస పలు దేశాల్లో స్వచ్ఛంద సేవలతో కుల మతాలకు అతీతంగా, సామాన్య ప్రజలకు తాగు నీరుతో పాటు పలు సంక్షేమపథకాలను అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో బాల మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గొడుగు అరుణ, కమిటీ అధ్యక్షుడు పెదమాతిరి యాదగిరి, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎస్. విమల్, కమిటీ సలహాదారు వంగ భూపాల్‌రెడ్డి, తాజామాజీ సర్పంచ్ నర్రా వెంకట రమణారెడ్డి, ఆగాపేట బాలవికాస అధ్యక్షుడు సాల్మన్ రెడ్డి, కమిటీ సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పనులు..

చిల్పూరు: చిన్నపెండ్యాలలో మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకుడు యల్లంభట్ల కరుణాకర్‌శర్మ వేద మంత్రాల నడుమ గణపతి పూజ, వినాయక, పార్వతీదేవి, నందీశ్వరులకు జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోధర్, ఆమంచ జ్ఞానేశ్వర్, బత్తుల రాజన్ బాబు, గుర్రపు వెంకటేశ్వర్లు, కనుకుంట్ల యాదగిరి, నారాయణ, సామల రాములు, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

జోనల్ స్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ


పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, పీడీ

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు యాదాద్రి జిల్లా రాజాపేటలో జరిగిన ఐదవ జోన్ గురుకులాల క్రీడాపోటీల్లో ఘన్‌పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభతో వ్యక్తిగత చాంపియన్‌షిప్‌తో పాటు ఓవరాల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ కృతమూర్తి, పీడీ జి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఎం.మహేష్(8వ తరగతి) అండర్ 14 విభాగం, ఆర్.ప్రణయ్ (10వ తరగతి), అండర్ 17, ఎ.శేఖర్ (ఇంటర్) అండర్ 19 విభాగంలో ఉత్తమ ప్రతిభతో వ్యక్తిగత చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారన్నారు. అండర్ 14లో టెన్నికాయిట్‌లో ప్రథమ, అండర్ 17లో టెన్నికాయిట్‌లో ప్రథమ, క్యారమ్స్‌లో ద్వితీయ, అండర్ 19లో ఫుట్‌బాల్‌లో ప్రథమ, చెస్‌లో ప్రథమ, బాల్ బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానంలో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించినట్లు తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు గచ్చిబౌలిలో జరిగే రాష్ట్ర స్థాయి గురుకుల పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై న విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు క్రీడా సమన్వయ కర్త, పీడీ జి.శ్రీనివాస్, పీఈటీ లక్ష్మణ్, కోచ్ ప్రవీణ్, సీనియర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్‌లు రవీందర్, జయేందర్, సూపరింటెండెంట్ శంకరమ్మ, అధ్యాపకులు అభినందించారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

● డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్‌రావు


తేలుకాటుకు గురైన మహిళను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్‌రావు

నర్మెట: విధుల్లో నిర్లక్ష్యం తగదని సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి కావూరి మల్లికార్జున్ రావు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను, ఆస్పత్రి గదులను పరిశీలించడంతో పాటు సిబ్బంది గైర్హాజర్‌పై మండిపడ్డారు. అనంతరం బొమ్మకూర్‌లో నిర్వహిస్తున్న వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయి సిబ్బంది నియామకాలకు కృషి చేస్తానన్నారు. ఓపీ రోగులను, తేలు కాటుకు గురైన మహిళను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజులుగా గైర్హాజర్‌లో ఉన్న ఎస్ఎన్ సునీత, సూపర్‌వైజర్ పద్మావతిల వేతనాలు నిలిపి వేయడం జరుగుతుందని, జిల్లా కార్యాలయానికి రావాలన్నారు. అయన వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ కుడికాల భాస్కర్, ఎంఎల్‌హెచ్‌పి అక్కి రాగలత సిబ్బంది ఉన్నారు.

హామీలు నెరవేర్చండి

జఫర్‌గఢ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంతో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పిన్నింటి సమ్మయ్య, తాటికాయల కుమార్, కాల్వ రాజేందర్, నీలం రమేష్, గబ్బె ట కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన చార్జీలు పెంచాలి



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రఘునాథపల్లి: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన చార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యారంగ సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా విద్యాశాఖ మంత్రి లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ రఘునందన్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కందుకూరి వంశీ, తేజ, బైరపాక శివకృష్ణ,అఖిల్, శ్రీలక్ష్మి, శ్రీజ, నిషిత, ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


బచ్చన్నపేట: శ్రీకాంత్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న యువకులు


రఘునాథపల్లి: సాయం అందజేస్తున్న ప్రతినిధులు

బచ్చన్నపేట: మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న కర్రె శ్రీకాంత్‌కు గల్లీ యువత ఆర్థిక సాయాన్ని శనివారం అందించారు. శ్రీకాంత్ గత రెండు సంవత్సరాలుగా బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతుండగా ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం రూ.61,500లను వారు అందజేశారు. శ్రీకాంత్‌కు మనో ధైర్యాన్ని కల్పించి దాతలు సహకరించాలని యువత కోరారు.

బాధిత కుటుంబాలకు..

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామంలో రెండు దశాబ్దాలుగా పంచాయతీ కార్మికుడిగా సేవలందించి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొయ్యడ అబ్బసాయిలు కుటుంబానికి రెడ్డీస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థికసాయం అందజేసింది. శనివారం సొసైటీ ప్రతినిధులు వెల్ది గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, రెడ్డీస్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు పెండ్లి చంద్రశేఖర్ రెడ్డి, రంజిత్‌రెడ్డి, పెంతల సందీప్‌రెడ్డి, కుమార్, దర్శనాల రవి, కొయ్యడ స్వామి, శివయ్య, యాదగిరి, ఎల్లయ్య, అఖిల్ పాల్గొన్నారు.

పాంనూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని పాంనూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తుడు కోరుకొప్పుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, గ్రామానికి చెందిన శ్రీమణికంఠ సేవాసొసైటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి శనివారం రూ.5వేల సాయం అందించారు. పాలకుర్తి విజయ్, డాక్టర్ పొన్న భీరయ్య,ర సామల రాకేష్, కసుకటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలకు అండగా మజ్దూర్‌యూనియన్

స్టేషన్‌ఘన్‌పూర్: రైల్వే కార్మికుల కుటుంబాలకు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అనునిత్యం అండగా ఉంటుందని ఎస్‌సీఆర్ఎంయూ సికింద్రాబాద్ డివిజన్‌సెక్రటరీ రవీందర్ అన్నారు. ట్రాక్‌మిషన్ జేఈ తరుణ్‌కృష్ణ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా మృతుడి కటుంబానికి ఎస్‌సీఆర్ఎంయూ నుంచి ముందుగా రూ.2లక్షలు ప్రకటించి గతంలో రూ.50వేలు అందించారు. మిగిలిన రూ.1.50లక్షల చెక్కును శనివారం రవీందర్ చేతుల మీదుగా అందించారు. కాజీపేట డివిజన్‌సెక్రటరీ ఇల్లందుల రాజేందర్, భిక్షపతి, సమ్మయ్య, రాజు, ఇక్బాల్, శైలేష్, కరుణాచారి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్


మాట్లాడుతున్న ఉపేందర్

దేవరుప్పుల: దివ్యాంగుల అభ్యున్నతి కోసం దివ్యాంగుల మంత్రిత్వశాఖతోపాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని వీహెచ్‌పిఎస్ మండల శాఖ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామినాయక్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామి మేరకు సత్వరమే రూ.6 వేల ఫించన్, ఉచిత బస్సు సౌకర్యం వంటి న్యాయబద్దమైన 36 రకాల డిమాండ్లను నేరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా భూక్య యాకుబ్, మండల ఇన్‌చార్జ్‌గా స్వామినాయక్, కో కన్వీనర్లుగా ధారావత్ రవి, శ్రీను, గనుపాక నర్సింహ, లిమ్మి, దస్రూను ఎన్నుకున్నారు. వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సోమరాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింహ, ఎంఎస్పీ జిల్లా ప్రతినిధి రవీందర్, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ రూరల్: మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించేందుకు అభ్యర్థులు ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి.రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఐఈఎల్‌టీఎస్, టీఆర్‌ఈ, టోఫెల్ పరీక్షలకు (మైనారిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్) ఉచిత కోచింగ్ అందిస్తున్నందున జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, 3వ అంతస్తు, జామియా నిజామియా కాంప్లెక్స్, గన్‌ఫౌండ్రీ, ఆబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం 040-23236112 నంబర్‌లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌నకు..

దివ్యాంగ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాని జిల్లా సంక్షేమాధికారి డి.ఫ్లోరెన్స్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులు డిసెంబర్ 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు కులం, నివాసం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, 2 పాస్ ఫొటోలు, సదరం సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్‌లను మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం సమర్పించాలన్నారు.

పశు వైద్యశిబిరం

జఫర్‌గఢ్: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సాగరంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉప్పుగల్లు పశువైద్యాధికారి కాకుమాను శ్రీనాథ్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిక గర్భధారణ చేయిస్తే ఆడ దూడలు మాత్రమే పుడతాయన్నారు. దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది కొండేటి కుమార్, గోపాలమిత్ర సూపర్‌వైజర్లు రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.